క్లుప్తంగా

నూతన తహసీల్దార్‌కు సన్మానం



కోస్గి: గుండుమాల్ మండల తహసీల్దార్‌గా భాస్కర స్వామి బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ పాండు నాయక్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు పట్టుబడటంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఆనందం ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని హెచ్‌ఎండీఏలో విధులు నిర్వహిస్తున్న భాస్కర స్వామి బదిలీపై గుండుమాల్ మండల తహసీల్దార్‌గా వచ్చారు. ఈ మేరకు కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ నుంచి బాధ్యతలు తీసుకోగా కార్యాలయ అధికారులు, సిబ్బంది తహసీల్దార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ వెంకట్రాములు, సీనియర్ అసిస్టెంట్ భీమమ్మ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



మక్తల్: పట్టణంలోని బుధవారం ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు భక్తులు స్వామివారికి అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఓఆర్‌ఎస్ పాకెట్ల అందజేత



మద్దూరు: ఉమ్మడి మండలంలోని లింగల్‌చేడ్‌లో చెరువులో పూడికతీత పనులు చేస్తున్న కూలీలకు ఎంపీడీఓ జయరాములు బుధవారం ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఎండ తీవ్రంగా ఉన్నందున ఓఆర్‌ఎస్ ద్రావణాన్ని తరుచు తీసుకోవాలని కూలీలకు సూచించారు. అలాగే కొలతల ప్రకారం పనులు చేస్తే అధిక కూలీ పొందొచ్చని సూచించారు. అలాగే కొత్తపల్లి తండాలలో నర్సరీని ఏపీఓ సిద్ధేశ్వర్‌తో కలిసి పరిశీలించారు. వర్షకాలం నాటికి మొక్కలను ఏపుగా పెంచాలని సూచించారు. కొత్తపల్లి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటర్లకు కనీస అవసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

మహబూబ్‌నగర్ రూరల్: ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని మాచన్‌పల్లి తండా, వెంకటాపూర్, రేగడిగడ్డ తండా, జైనల్లీపూర్, కోటకద్ర, పోతన్‌పల్లి గ్రామాల్లో ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. మనకు కావల్సినంత అభివృద్ధిని వచ్చే ఐదేళ్లలో చేసుకుందామని చెప్పారు. మహిళా సంఘాలకు రూ. కోటి వరకు రుణాలు ఇప్పించే విధంగా ప్రణాళికలు రూపొందించారని.. వారే కొందరికి ఉద్యోగాలు కల్పించే విధంగా మహిళా శక్తిని తయారు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారని స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వల్ల మనకు కలిగిన లాభం ఏమీ లేదని అన్నారు. ఏకకాలంలో రూ. 2 లక్షలు పంద్రాగస్టులోగా మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోవింద్‌యాదవ్, నాయకులు బెక్కరి మధుసూదన్‌రెడ్డి, భీమయ్య, శేఖర్‌నాయక్, ధర్మాపూర్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సేవకు.. వందనం

- వేసవిలో ప్రజల దాహార్తి తీరుస్తున్న దాతలు
- తీలేర్‌లో 43 ఏళ్లుగా అంబలి అందిస్తూ ఆదర్శం
- మరికల్‌లో 21ఏళ్లుగా అయ్యప్ప సేవా కేంద్రం..



మరికల్‌లో ఉపాధి కూలీలకు అంబలి పోస్తున్న అయ్యప్ప భక్తుడు

మరికల్: ''తీలేర్ అంబలి అనగానే నోరూరుతుంది. ఎతంటి వారైన సరే స్టేజీ వద్ద ఆగి అంబలితో దాహం తీర్చుకొని వెళ్లాల్సిందే. ప్రతి ఏటా వేసవిలో స్టేజీ వద్ద దివంగత మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేస్తు వస్తున్న అంబలి కేంద్రం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొదటిది. దీని స్ఫూర్తిగా తీసుకొని మరికల్ మండల అయ్యప్పసేవ సమితి ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని ప్రారంభించి 21ఏళ్ల నుంచి బాటసారుల, కూలీల దాహార్తిని తీరుస్తున్నారు.

తీలేర్ అంబలి కేంద్రానికి 43ఏళ్లు..

దివంగత మాజీ ఎమ్మెల్యే కె. వీరారెడ్డి తండ్రి వెంకారెడ్డి తీలేర్ సర్పంచ్‌గా ఎన్నికైన తర్వాత ఇక్కడి ప్రాంత ప్రజల జీవన స్థితిగతులు రెక్కాడితే కాని డొక్కడాని పరిస్థితుల్లో వేసవి ఎండలను సైతం లేక్క చేయకుండా జానెడు పొట్టను నింపుకోవడం కోసం రైతులు, కూలీలు పడుతున్న శ్రమను చూసి చలించిపోయిన వెంకారెడ్డి 1981లో తీలేర్ స్టేజీ వద్ద రాగి అంబలి కేంద్రాన్ని ఏర్పాటుచేసి రైతు కూలీల దాహం తీర్చాడు. ఇలా ప్రతి ఏడాది వేసవిలో అంబలి కేంద్రాన్ని నిర్వహిస్తు రైతు కూలీలతోపాటు బాటసారుల సైతం దాహం తీర్చుకునేవారు. తండ్రి వీరారెడ్డి జ్ఞాపకర్థంగా ప్రస్తుతం వీరారెడ్డి కుమారుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అంబలి కేంద్రాన్ని కొనసాగిస్తు ఆదర్శంగా నిలిచాడు.

అయ్యప్ప సేవ అంబలి కేంద్రానికి 21ఏళ్లు

మండల అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలి కేంద్రానికి 21ఏళ్లు పూర్తి చేసుకుంది. ప్రతి ఏడాది అయ్యప్పస్వామి జయంతి రోజున భక్తులు మరికల్‌లో స్వచ్ఛందంగా అంబలి కేంద్రాన్ని ఏర్పాటుచేసి వేసవి తాపంతో వచ్చిన బాటసారులు, ప్రయాణికులకు రాగి అంబలితో దాహార్తిని తీరుస్తున్నారు. వీరి సేవలను ఆదర్శంగా తీసుకున్న వివిధ గ్రామాల దాతలు తమ గ్రామాల్లో కూడా అంబలి కేంద్రాలు, చలివేంద్రాలను ఏర్పాటుచేసి మానవత్వం చాటుకుంటున్నారు.

అయ్యప్పస్వామి అనుగ్రహంతో ..



అయ్యప్ప సేవ సమితి స్థాపించిన నాటినుంచి బాటసారుల, ప్రయాణికుల దాహార్తి తీర్చడం కోసం అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. అయ్యప్పస్వామి అనుగ్రహంతో అంబలి కేంద్రాన్ని ప్రతి ఏడాది ఎలాంటి ఇబ్బంది లేకుండా 21 ఏళ్లుగా కొనసాగిస్తున్నాం భవిష్యత్‌లో కూడా కొనసాగిస్తాం.

\- సతీష్‌కుమార్, అయ్యప్ప భక్తుడు, మరికల్

35ఏళ్లుగా కొనసాగిస్తున్నాం..



1981లో వ్యవసాయ కూలీల కోసం మా తాతయ్య మాజీ సర్పంచ్ వెంకారెడ్డి ప్రారంభించిన అంబలి కేంద్రాన్ని ముందు వచ్చే మా కుటుంబం తరం కూడా కొనసాగిస్తుంది. మా తండ్రి దివంగత మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి దీన్ని 35ఏళ్లు కొనసాగించాడు. మా తాతయ్య జ్ఞాపకాన్ని ఇంకా ముందు కూడా కొనసాగించడం తమ కుటుంబ సభ్యుల బాధ్యత.

\- కె. ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, తీలేర్

పదేళ్లుగా నిలువు దోపిడీ చేసిన బీజేపీ



కోటకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నారాయణపేట: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ మిత్ర పక్షాలను ఓడించాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ పిలుపునిచ్చారు. మండలంలోని కోటకొండలో మార్క్స్ భవన్ నుంచి బస్టాండ్ భగత్ సింగ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేసిందన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశ ప్రజలు డిమాండ్ చేస్తున్నా కులగణన చేపట్టలేదన్నారు. 2014లో పెట్రోల్ రూ.65, డీజిల్ రూ.52, రూ. వంట గ్యాస్ రూ.410 ఉన్న ధరలను తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేడు పెట్రోలు రూ.110, డీజిల్ రూ. 100, గ్యాస్ రూ.1100 చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులు ధరలన్నీ రెట్టింపు అవుతన్న నియంత్రించడంలో విఫలమవుతున్నారన్నారు. బీజేపీ చట్టబద్ధంగా అవినీతిని ప్రోత్సహిస్తూ, ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో వేలకోట్ల ముడుపులను సమకూర్చుకున్నదని ఆరోపించారు. ప్రజావ్యతిరేక బీజేపీ ఆరెస్సెస్ ఎన్డీఏ శక్తులను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు హాజీమలాంగ్, వెంకట్ రాములు, నర్సింహులు, పీర్ మైనోద్దీన్, సుభాష్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

అమరచింత/ఆత్మకూర్: బీజేపీ మరోమారు పార్లమెంట్ ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగంలో ఉన్న రిజర్వేషన్లు రద్దు చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్ అన్నారు. ఆత్మకూర్ మండలంలోని పిన్నంచర్లలో, అమరచింత మండలంలోని కొంకన్‌వానిపల్లిలో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దుతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చొరువతోనే ఉపాధి హామీ పథకం రూపుదిందుకొందని తెలిపారు. కానీ బీజేపీ ప్రభుత్వం ప్రతి బడ్జెట్‌లో ఉపాధికి కేటాయించే నిధుల్లో కోత విధిస్తూ పూర్తిగా ఎత్తేసేందుకు కుట్ర చేస్తోందని దుయ్యబట్టారు. బీజేపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. బీఆర్‌ఎస్ అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిందని, రూ.7లక్షల కోట్లు అప్పు ప్రజలపై రుద్దారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీహరి, సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోషా, మండల కార్యదర్శి రాబర్ట్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, రవీందర్, కుతూబ్, నర్సింహశెట్టి, మల్లేష్, ఖాజపీర్, రఫీఖ్, లక్ష్మీనారాయణ శెట్టి, మల్లేష్, వెంకటేష్, అంజి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమలేష్, వెంకటేష్, వెంకటన్న, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక..



కోస్గి: స్థానిక బీఆర్‌ఎస్ నేతలు ఒక్కరుగా బీఆర్‌ఎస్‌ని వీడి కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. బుధవారం ఎంపీపీ మదుకర్‌రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, గుండుమాల్ తాజా మాజీ సర్పంచ్ విజయలక్ష్మీ, సింగిల్ విండో మాజీ చైర్మన్ జాజం వెంకటేష్, డైరెక్టర్ నర్సింహులుతోపాటు 150మంది కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు వార్ల విజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, నాయకులు అన్న కిష్టప్ప, కౌన్సిలర్లు గోవర్ధన్‌రెడ్డి, ఇద్రీస్, మాస్టర్ శ్రీనివాస్, భాను నాయక్, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి

అమరచింత: పట్టణంలోని ఒకటో వార్డుతో పాటు పలు వార్డుల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడటంతో మున్సిపల్ అధికారులు వాటర్ ట్యాంకర్ ద్వారా ప్రజలకు తాగునీటిని అందిస్తున్నారు. సోర్స్‌బోర్లు సైతం అడుగంటడంతో తాగునీటిని పూర్తి స్థాయిలో అందించలేకపోతున్నామని భావించిన మున్సిపల్ అధికారులు నీటి ఎద్దడి నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ నురుల్‌నదీం తెలిపారు. ఒకటో వార్డులో మిషన్ భగీరథ ద్వారా కుళాయిలకు తాగునీరు సరఫరా కావడం లేదని, నాలుగు రోజులుగా ఇదే పరిస్థితి ఉందని అక్కడి ప్రజలు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వాటర్ ట్యాంకర్‌తో తాగునీటిని అందిస్తున్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



కోస్గిలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మాగనూర్‌లో..



ఊట్కూరులో



పంచదేవ్‌పాడులో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోస్గి: ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ మేరకు అన్నివర్గాల ప్రజలు వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఉండి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో నాగులపల్లి శ్రీనివాస్, కూర శ్రీను, తెలుగు మొగులయ్య, మోయిజ్ పాల్గొన్నారు.

మక్తల్: పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపు ఖాయమని మండల కాంగ్రెస్ నాయకుడు కట్టసురేష్ అన్నారు. అలాగే మండలంలోని ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి విజయం ఖాయమని బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి అన్నారు. లక్ష్మారెడ్డి, గోపాల్‌రెడ్డి, కేశవరెడ్డి, చిన్నారెడ్డి, సంతోష్, వెంకట్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, గణేష్‌కుమార్, మాజీ సర్పంచ్ కల్పన, కృష్ణయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్–టీఎస్ ఆధ్వర్యంలో..

మద్దూరు: ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని పలు గ్రామాల్లో ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్–టీఎస్ నాయకుడు మల్లెపోగు శ్రీనివాస్ ఇంటింటి ప్రచారంలో పాల్గొని వంశీచందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సంఘం నాయకులు నర్సింహులు, రావుల కృష్ణ, నర్సింహ, శ్రీను, రవీంద్ర పాల్గొన్నారు.

మాగనూర్: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రజా శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ కోరారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేసి మాట్లాడారు.. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. అలాగే మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకుడు పుంజనూర్ ఆంజనేయులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శివరాంరెడ్డి, రవీందర్, రాఘవరెడ్డి, మౌలాలి, వాకిటి శ్రీనివాసులు, దండు సత్యనారాయణ, నాగరాజ్, ఆనంద్‌గౌడ్, వేణుగోపాల్, నరేష్, సీపీఎం నాయకులు భరత్‌కుమార్, గొల్ల నరేష్, బాలు, వాకిటి వెంకటయ్య, వెంకటయ్య, హన్మంతు, శంకర్ పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు వంశీచంద్‌రెడ్డి గెలుపునకు బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సూర్య మోహన్, వీరన్న, కృష్ణయ్య, రాములు, రామకృష్ణ, ఆంజనేయులు, హరీష్, మొగులప్ప, చిన్నబాలు, వెంకట్‌రెడ్డి, రేవతమ్మ, సునిత పాల్గొన్నారు.

కృష్ణా: ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేసి ఓటర్లను అభ్యర్థించారు. వీరేంద్రపాటిల్, విజయగౌడ, రెడ్డిగౌడ, లక్ష్మీనారాయణ, శంకర్, మడుగు వెంకటేష్, నర్సింహులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని అవుసలోనిపల్లి, పెద్దజట్రం, ఊట్కూరు తదితర గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎల్కోటి నారాయణరెడ్డి, ఎల్కోటి లక్ష్మీకాంత్‌రెడ్డి, వీరరాఘవరెడ్డి, కనకప్ప, చాంద్‌పాషా, మోహన్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదబీమా పత్రాల అందజేత



ప్రమాదబీమా పత్రాలు అందిస్తున్న శ్రీకాంత్

నారాయణపేట రూరల్: భవననిర్మాణంలో పనిచేస్తున్న మేస్త్రీలకు బుధవారం భారతి సిమెంట్ ఆధ్వర్యంలో ప్రమాదబీమా పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ వీ.శ్రీకాంత్ మాట్లాడుతూ.. నాణ్యమైన నిర్మాణాలకు భారతి సిమెంట్ పెట్టింది పేరని, ఇతర సిమెంట్‌లతో పోలిస్తే ఇళ్లనిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయొచ్చన్నారు. స్లాబ్ కాంక్రీట్ సమయంలో నిపుణులైన సంస్థ ఇంజనీయర్లు సైట్ వద్దకు వచ్చి సాయం చేస్తారని తెలిపారు. యాదాద్రి, ఆలేరు–వరంగల్ జాతీయ రహదారి, బాలనగర్ ఫ్లైఓవర్ నిర్మాణంలో భారతి సిమెంట్ ఉపయోగించారని చెప్పారు. అనంతరం సింమెంట్ సాంకేతిక ప్రమాణాలు తెలియజేసి 50మంది మేస్త్రీలకు ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టెక్నికల్ ఇంజనీయర్ నితిన్, డీలర్ లక్ష్మణ్, మేస్త్రీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు



మక్తల్‌లో పార్టీలో చేరిన కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే చిట్టెం



ధన్వాడలో మాట్లాడుతున్న మన్నే శ్రీనివాస్‌రెడ్డి

ధన్వాడ: కాంగ్రెస్ మాటలు నమ్మిమోసపోవద్దని, కేసీఆర్‌తోనే.. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొని మాట్లాడారు.. కాంగ్రెస్ బూటకపు హామీలకు మోసపోయి రాష్ట్ర భవిష్యత్‌ను చేజార్చుకున్నామని, రాష్ట్రంలో అధికారంలో వచ్చి నాల్గు నెలలు దాటిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయలేదన్నారు. పదేళ్ల చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి, జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ సురేఖ, వెంకట్‌రెడ్డి, సుధీర్‌కుమార్, రాజవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు

మక్తల్/మాగనూర్: కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాలకు బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన పలువురు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే చిట్టెం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే మండలంలోని జక్లేర్‌లో బీఆర్‌ఎస్ నాయకుడు రాజుల ఆశిరెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. మాగనూర్ మండలం నేరడగంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 39మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ మేరకు.. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఎండీ సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, మాగనూర్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, శంకర్, హన్మంతు, గోవర్ధన్‌రెడ్డి, బాలప్ప, అశోక్‌గౌడ్ , సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఈశ్వర్‌యాదవ్ పాల్గొన్నారు.

దామరగిద్ద: కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బుధవారం మండలంలో రోడ్ షో నిర్వహించారు. మండల అధ్యక్షుడు సుభాష్, ఎంపీపీ నర్సప్ప, జెడ్పీటీసీ లావణ్య, భీమయ్యగౌడ్, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, తిప్పన్న, కిషన్‌రావు, మాణిక్యప్ప, చంద్రకాంత్ పాల్గొన్నారు.

మరికల్: బీఆర్‌ఎస్ తరపున పోటీచేస్తున్న ఎంపీ మన్నెం శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని బుధవారం నాయకులు జోరుగా ప్రచారం చేశారు. హన్మిరెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతయ్య, రాజవర్ధన్‌రెడ్డి, రామస్వామి, బసంత్, జగదీష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఉపాధిపథకంలో పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అలాగే ఖాజీపూర్‌లో మాజీ ఎఎంసీ చైర్మన్ వీరారెడ్డి ప్రచారం నిర్వహించారు.



మరికల్‌లో..



దామరగిద్దలో ..

మరోసారి మోదీ రావాలి



మరికల్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



మాగనూర్‌లో..



ధన్వాడలో..

మరికల్: దేశ ప్రధానిగా మరోసారి నరేంద్ర మోదీ రావాలని బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బుధవారం మరికల్, జిన్నారం, ఎలిగండ్ల తదితర గ్రామాల్లో ఇంటింటా తిరిగి ఎంపీ అభ్యర్థి డీకే. అరుణను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో విశ్వేశ్వర్‌రెడ్డి, రాజేష్, రామేశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వేణు, ఆనంద్, వెంకటేష్, నిఖిల్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మాగనూర్: ఎంపీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి శంకరోళ్ల రవికుమార్ అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధన్వాడ: ఎంపీ అభ్యర్థి డీకే. అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ మేరకు.. మండల అధ్యక్షుడు మకం సురేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ బీజేపీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, బాల్‌రాజు, భాస్కర్, నర్సింహులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

ఊట్కూరు: నారాయణపేటలో ఈ నెల 10న నిర్వహించనున్న ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ్ల లక్ష్మీకాంత్‌రెడ్డి కోరారు. బుధవారం మండలంలో ఏర్పాటు చేసిన విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ పార్లమెంట్ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, నియోజకవర్గ ఇన్‌చార్జి పవన్‌కుమార్, బాల్‌రెడ్డి, భరత్, రమేష్, విజయన్‌గౌడ్ పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తల సమావేశం

కృష్ణా: మండలంలోని హిందుపూర్‌లో బసవేశ్వర ఫంక్షన్‌హాల్‌లో ఆయా మండలాలకు చెందిన బీజేపీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బండ్ల లక్ష్మీకాంత్‌రెడ్డి, నియోజకవర్గ నాయకుడు కర్నెస్వామి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణను గెలుపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు సోమశేఖర్‌గౌడ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాలో మాట్లాడుతున్న బండ్ల లక్ష్మీకాంత్‌రెడ్డి

అమావాస్య పూజలు

అమరచింత: అమావాస్యను పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమరచింత పట్టణంలోని శివచౌడేశ్వరి ఆలయం, వేంకటేశ్వర ఆలయం వద్ద ప్రత్యేక పూజలతో పాటు భక్తులకు అన్నదానం చేశారు. నాగల్‌కడ్మూర్‌లోని దేవేంద్రచార్యుల మఠంలో భక్తులు అమావాస్య పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు.

వనపర్తి (ఖిల్లాఘనపురం): మండల కేంద్రంలోని వీరన్నగుట్టపై వెలిసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఉదయం నుంచి గుట్టపై ఉన్న ఆలయంలో స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుట్ట కింది భాగాన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెంట్ల వద్ద అన్నదానం చేశారు.